


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :76 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం 21 డిసెంబర్ 2025

### తిరుమల పరకామణిని పూర్తిగా
## ప్రక్షాళన చేయాలి

**కానుకల లెక్కింపులో ఏఐ, ఆధునిక యంత్రాలు వాడాలని సూచన**

**రెండు దశల్లో సంస్కరణలు చేపట్టాలని స్పష్టీకరణ**

**తక్షణ, శాశ్వత ప్రణాళికలపై నివేదికలు సమర్పించాలని ఆదేశం**



తిరుమల శ్రీ వేంకటేశ్వర ఆలయంలోని పరకామణి (కానుకల లెక్కింపు) విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది. కానుకల లెక్కింపులో అవినీతి, చోరీలు, నిధుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను ఉపయోగించి మానవ ప్రమేయాన్ని తగ్గించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు.పరకామణిలో సంస్కరణలను రెండు దశల్లో చేపట్టాలని హైకోర్టు నిర్దేశించింది. తక్షణ చర్యల్లో భాగంగా హుండీల సీలింగ్, రవాణా, లెక్కింపు ప్రక్రియల్లో భద్రతాపరమైన మార్పులపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఇక శాశ్వత ప్రణాళికలో భాగంగా కానుకల వర్గీకరణ, విదేశీ కరెన్సీ గుర్తింపు, విలువైన లోహాలు, రాళ్లను వేరు చేయడం కోసం ఏఐ ఆధారిత సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. ఇందుకోసం సాంకేతిక నిపుణులను నియమించుకోవాలని, అవసరమైతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులైన నిపుణుల సహాయం తీసుకోవాలని పేర్కొంది. ఈ శాశ్వత ప్రణాళికపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదాను కోర్టుకు సమర్పించాలని గడువు విధించింది.భక్తులు హుండీలో సమర్పించే కానుకలు వారి విశ్వాసానికి ప్రతీక అని, వాటిని కాపాడాల్సిన నైతిక, ధార్మిక బాధ్యత టీటీడీ ధర్మకర్తల మండలిపై ఉందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ ప్రక్రియలో ఏ చిన్న లోపం జరిగినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు.ఇదే కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలను వారంలోపు సీల్డ్ కవర్‌లో సమర్పించాలని ఏసీబీ డీజీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.

### బెంగాల్ ప్రభుత్వం
## చొరబాటుదారులను కాపాడుతోంది



**-అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా సవరణను వ్యతిరేకిస్తోందని విమర్శ**

**-మమత పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి రాజ్యమేలుతున్నాయని వ్యాఖ్య**

పశ్చిమ బెంగాల్‌లోని నాడియాలో జరిగిన ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పొగమంచు కారణంగా ర్యాలీ ప్రాంతానికి చేరుకోలేకపోయిన ఆయన, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అధికార టీఎంసీ ప్రభుత్వం బెంగాల్‌లో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని అన్నారు.మమతా బెనర్జీ పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ దుయ్యబట్టారు. ఇటువంటి మహా జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు.తృణమూల్ నేతలు, ఆ పార్టీ బీజేపీని ఎంత వ్యతిరేకించినప్పటికీ బెంగాల్ అభివృద్ధిని మాత్రం తాము ఎప్పుడూ ఆపబోమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులను మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. మమతా బెనర్జీ పాలనలో ఉద్రిక్తతలు, అల్లర్లు, బెదిరింపులతో విసిగిపోయిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. బీహార్ ఎన్నికల ఫలితం బెంగాల్ ఎన్నికల్లో తమ విజయానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

## ఉపాధి హామీ పథకంపై కేంద్రం బుల్డోజర్:

**-సోనియా గాంధీ తీవ్ర విమర్శలు**



కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (%వీ+చీ=జు-ఈూ%)పై కేంద్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం బుల్డోజర్ నడుపుతోందని ఆమె శనివారం ఆరోపించారు. ఇది గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాయడమేనని, వారి జీవనోపాధిపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పంచుకున్నారు. రెండు రోజుల క్రితం పార్లమెంటులో వీబీ-జీ రామ్ జీ బిల్లు 2025ను ఆమోదించిన నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చిన విషయాన్ని సోనియా గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన ఒక విప్లవాత్మక అడుగు అని ఆమె పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు.అయితే, గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని సోనియా ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు."20 ఏళ్ల క్రితం ఈ చట్టం కోసం నేను పోరాడాను. ఇప్పుడు ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కూడా నేను కట్టుబడి ఉన్నాను" అని సోనియా ఉద్ఘాటించారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం ఫలించింది

**-: మంత్రి నారా లోకేశ్**



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చే దిశగా ముందడుగు వేసింది. ఉభయ గోదావరి జిల్లాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ పథకం ద్వారా ప్రజల దాహార్తి తీర్చడానికి కృషి చేయనున్నారు.ఈ కార్యక్రమంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కల్యాణ్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మంత్రి లోకేశ్ శుభాకాంక్షలపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పారు."ప్రజలందరికీ రోజుకు కనీసం 55 లీటర్ల సురక్షిత త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వం ద్వారా, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగా ఈ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల దాహార్తి తీర్చే ఈ 'అమరజీవి జలధార ప్రాజెక్ట్' పట్ల అభినందనలు తెలియజేసినందుకు మిత్రుడు, సహచర మంత్రివర్యుడు నారా లోకేశ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గారిని నిరంతరం స్మరించుకునేలా మధ్యాహ్న భోజన పథకానికి నామకరణం చేసినందుకు, ఆవిడ జన్మించిన గోదావరి నేల నుంచి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్ లో స్పందించారు.

### మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో
## జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది: సజ్జల



వైసీపీ అధినేత జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు.అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు" అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు.జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు. చంద్రబాబు తన 18 నెలల పాలనలోనే రూ. 2.70 లక్షల కోట్లు అప్పు చేశారని, కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆర్థికవేత్తలే ఆశ్చర్యపోయేలా జగన్ తన ఐదేళ్ల పాలనను సాగించారని సజ్జల ప్రశంసించారు.

## బంగ్లాదేశ్‌లో దాడులను ఖండించరేం?: విజయసాయిరెడ్డి

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ హింసను 'నరమేధం'గా అభివర్ణించిన ఆయన, ఈ దాడులను ఖండించని వారు అసలు భారతీయులేనా? అంటూ సంచలన ప్రశ్నలు సంధించారు.ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ, మతం పేరుతో సాగుతున్న ఈ హింస మానవత్వానికే మాయని మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు. "బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అమానుష దాడులను ఖండించకుండా మౌనంగా ఉన్న రాజకీయ పార్టీలకు, నాయకులకు ఈ దేశంలో కొనసాగే నైతిక హక్కు ఉందా?" అని నిలదీశారు. భారతదేశం సహనానికి, మత సామరస్యానికి ప్రతీక అని, అలాంటి దేశంలో ఉంటూ ఈ దాడులపై స్పందించకపోవడం దేశభక్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు.ఇది కేవలం ఒక దేశ సమస్య కాదని, అంతర్జాతీయ మానవ హక్కుల ఉల్లంఘన అని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బాధితుల పక్షాన నిలబడకుండా మౌనం పాటించడం అనైతికమని, ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించడమేనని అన్నారు. ఈ దాడులను ఖండించలేని వారిని మనమే దేశం నుంచి బహిష్కరిద్దామని ఆయన పిలుపునిచ్చారు.బంగ్లాదేశ్ హింసాకాండపై భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోవాలని, బాధితులకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.



## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అంటున్న రైతు సంఘం నాయకులు వీరేష్. సిఐటియు హెచ్ జయరాజ్. అనిల్ ప్రాణేష్ డిమాండ్

అక్షర విజేత మంత్రాలయం

ప్రజా సంఘాలు రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంత్రాలయం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేపట్టడం జరిగింది ఈ ధర్నా ఉద్దేశించి సీఐటీయూ అధ్యక్షులు జయరాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన చట్టాన్ని రద్దుచేసి వికసిత్ భారత్ జి రామ్ జి చట్టాన్ని అమలు చేయడం సిగ్గుచేటుగా ఉందని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు తక్షణమే జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి దీనివల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్ర నష్టం కలిగించే జి.రాంజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని వారు అన్నారు అదేవిధంగా కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించి పేద ప్రజలను ఆదుకోవాలని అట్లాగే కేంద్ర బడ్జెట్లో ఉపాధి చట్టానికి రెండున్నర లక్షల కోట్లు బడ్జెట్ను కేటాయించాలి అదేవిధంగా రాష్ట్రాలపై వేసిన భారాన్ని తగ్గించి మొత్తం నిధులు కేంద్రమే భరించాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కే రాఘవేంద్ర సార్ కి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రైతు సంఘం మంత్రాలయం మండల కార్యదర్శి ఎస్



వీరేష్ అధ్యక్షులు కే యోగప్ప వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు టీ లక్ష్మన్న టీ ప్రాణేష్ కెవిపిఎస్ నాయకులు బి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## పెరవలి లో ఉపముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్‌ని కలిసిన ఎమ్మెల్యే చిర్రీ. బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి



పెరవలి మండలంలోని అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ పనులకు శంకుస్థాపన చేయుటకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు ఆర్‌డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించడంలో అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని అన్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే కూటమి లక్ష్యం

### -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:,



దివ్యాంగుల కు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ వారి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎస్వీఆర్ సర్కిల్లో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు విభిన్నమైన ప్రతిభ, నైపుణ్యాలను కలిగి ఉంటారని అందుకు అనుగుణమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన చెప్పారు. దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు సహృదయంతో మెలగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాలూరి వెంకటేశ్వరరావు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, చాపల రమేష్ పాల్గొన్నారు.



## 70 వేల 500 రూపాయలు రికవరీ చేసి రిమాండ్ కు తరలింపు

అక్షర విజేత మెంటాడ:

మండలంలో జయితి గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నెక్కల శ్రీను పింఛన్ సొమ్ము70వేల 500 రూపాయలు తన సొంత ఖర్చులకు వాడుకున్నాడని సమాచారం తెలుసుకుని ఎంపీడీవో ఆంధ్ర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఆ మేరకు ఆంధ్ర పోలీసు వారు కేసును చేదించి డిజిటల్ అసిస్టెంట్ నెక్కల శ్రీను నుండి (ఈరోజు) శనివారం 70 వేల 500 రూపాయలు రికవరీ చేసి క్రైమ్ నెంబర్ 65 / 2025 అండర్ సెక్షన్ ఐపీఎస్ 424 క్రైమ్ కేసులో నెక్కల శ్రీను అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఆంధ్ర ఎస్సై కే సీతారాం తెలిపారు.

## మానవ సేవతో పాటు మాధవ సేవ చేయడం గొప్ప వరం



రామకుప్పం. అక్షరవిజేత:-

సమాజంలో ప్రతి మనిషి ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టడం సహజమని అలాంటి తరుణంలో మానవ సేవతో పాటు మాధవ సేవ చేయడం కూడా గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనమని రామకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆనందరెడ్డి, రామకుప్పం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ మోహన్ పేర్కొన్నారు. శనివారం రామకుప్పం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి మండలి సభ్యులు సీతాపతి స్థానిక సుబ్రమణ్య స్వామి ఆలయ అభివృద్ధితోపాటు స్థానికంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, పద్మావతి అమ్మవారి ఆలయం, ఆలయ సమీపంలో నక్షత్ర వనం, త్రిమూర్తివనం ,రాశి వనం మరియు వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద చిన్న పిల్లల పార్క్ నిర్మాణం తో పాటు వందలాది ఉచితఆరోగ్య శిబిరాలు మరియు కంటి శిబిరాలు నిర్వహిస్తూ ఇటు దైవ కార్యక్రమాలతో పాటు అటు సమాజ సేవ చేయడం అభినందనీయమన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు కుప్పం పిఇఎస్ మెడికల్ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి శిబిరంలో దాదాపు 55 మంది రోగులు చికిత్సలు చేయించుకోగా వారిలో కొందరిని ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసి మెడికల్ కళాశాలకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం మాజీ సర్పంచ్ రామకృష్ణప్ప, సీనియర్ నేత నంద రెడ్డి, మాజీ ఎంపిటిసి అల్లి శ్రీను, మండల ఐటీడీపీ అధ్యక్షుడు భాస్కర్ ,స్థానిక నేతలు మురళి, సుబ్రి బాలు, వీఆర్‌ఏ వెంకటేష్ దేవాలయ మేనేజర్ రామచంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం రద్దుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు

### - ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్,

అక్షర విజేత అరకులోయ..

2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకొచిందని ఉపాధి హామీ చట్టం రద్దయితే ఆదివాసులకు గ్రామీణ ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కిల్లో జగనాధం ఆధ్వర్యంలో అరకువేలి మండలం శరభగుడలో నిరసన చేపట్టారు.ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఉపాధి హామీ చట్టం సవరణ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ లేకుండపోతుందని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందన్నారు. కొత్త చట్టం ద్వారా ఎటువంటి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తారని పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజులు పని నిషేధం విధించారని ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా పనులు జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని, ఈ నెలల్లో వ్యవసాయ పనులు పెద్దగా వుండవని అలాంటప్పుడు 60 రోజుల పని కుందింపు ఎందుకని రైతుల పంటలకు గిట్టుబాటు ధర, పంట పెట్టుబడి కల్పించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం రైతుల సమస్యలకు ఉపాధి పనులను కారణంగా చూపించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనితో కాఫీ తోటల అభివృద్ధికి పీఎం జన్మన్ హౌసింగ్ పథకం నిర్మాణానికి పనిదినాలు కల్పిస్తున్నారని పోడుభూమి పట్టా ఉన్నవారికి 150 రోజులు పాటు పని కల్పిస్తున్నారని



ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమని పనులను నాలుగు రకాలుగా విభజించి యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చనున్నారని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాల్లో ఎక్కువ వేతనాలుంటే, అవే కనీస వేతనాలుగా ఉండాలని గత బిల్లులో పేర్కొన్నారని ఇప్పుడు కొత్త బిల్లులో దాన్ని రద్దు చేస్తున్నారని ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలనే నిబంధన కూడా తొలగించారని పేర్కొన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికులు, ఆదివాసీలు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు టి హరి సహదేవ్ ప్రసాద్ గోపి రాము బిదేసి నిల్లో పరశురాం నీలాంబర్ దొన్ను మహేష్ మోహన్ చంప కొండమ్మ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర ప్రతి ఒక్కరి బాధ్యత

### -శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాలువలు స్వచ్ఛంగా ఉండాలని స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరడానికి ప్రతి పౌరుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని రాష్ట్ర విప్ ,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం పోలీస్ ఐలాండ్ వద్ద శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగస్తులు నియోజకవర్గ ప్రజలు కాలువలను శుభ్రంగా ఉంచిన నాడే స్వచ్ఛ దివస్ లక్ష్యం నెరవేరుతుందన్నారు. దీని కోసం ప్రతి ఒక్కరు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలపెట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజలు చేతులు కలిపి ముందుకు నడవాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసల కొండ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జడ్పీటీసీ శెట్టి రోషిణి.. పరామర్శించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.

అక్షర విజేత అరకులోయ..



అరకు వ్యాలీ మండలం జడ్పీటీసీ శెట్టి రోషిణి అనారోగ్యంతో అరకు గట్టు మండల కేంద్రంలో ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న,అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఆసుపత్రికి చేరుకుని పరామర్శించి,ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చి,ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి,సంబంధిత వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించడం జరిగింది. మీరుత్వరగా కోలుకొని,పూర్తి ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఆకాంక్షించారు.అనంతరం బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం డాక్టర్లతో మాట్లాడుతూ పేదలకు సకాలంలో వైద్యం అందించాలని సిబ్బంది కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని,ఎటువంటి ఇబ్బందులు పేదలకు కలగకుండా చూడాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్,

వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి,

అరకు నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ రామ్ అరకు వ్యాలీ మండలం బూత్ కమిటీ ఇన్చార్జ్ బోయి కిరణ్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

## "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట"

చిలకలూరిపేట అక్షర విజేత

శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్సులు "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" అనే కార్యక్రమం నిర్వహించారు.ఈరోజు ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి17 వ వార్డు వడ్డెర కాలనీలో క్లస్టర్, యూనిట్, అధ్యక్ష, కార్యదర్సులు, బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన కల్వర్టుల,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కో-క్లస్టర్ సయ్యద్ వహబ్,యూనిట్ ఇంచార్జి పిల్లి లెనిన్,17వార్డ్ అధ్యక్ష,కార్యదర్సులు మచ్చా వెంకటేశ్వర్లు,నక్కా నరసింహారావు, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పుల్లారావు,బీసీ నాయకులు గుంజి వీరాంజనేయులు,

బూత్ కన్వీనర్లు రాజేష్, పుల్లేశ్వరరావు,గోపి,8వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా,10వ క్లస్టర్ ఇంచార్జి మస్తాన్ వలి, పట్టణ కమిటీ కార్యదర్శి ముస్తఫా,వేటపాలెం సుభాని,అజహారుద్దీన్,గోల్డ్ సుభాని,శ్రీకాంత్, మద్దిబోయిన శేఖర్,ప్రశాంత్, ప్రసాద్, బాబీ, తదితరులు పాల్గొన్నారు







## స్వామిత్వ సర్వే పై శిక్షణా కార్యక్రమం

అక్షర విజేత మెంటాడ: మండలములోని సచివాలయ పరిధి లో గల అన్ని గ్రామాలలో సర్వే ఆఫ్ విలేజిస్, అబాది, మేపింగ్, ఇంప్రూ వై జెడ్, టెక్నాలజి,విలేజస్ ఏరియాస్ (స్వా మిత్వ) కార్యక్రమం పై మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీవో సుదర్శన్ మరియు మండల అధికారుల ఆధ్వర్యంలో (ఈరోజు) శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. స్వామిత్వ సర్వే త్వరితంగా ఈనెల31కి పూర్తి చేయాలని పై ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సర్వే ను పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వే రెసిడెంట్, డిజిటల్ అసిస్టెంట్ ఈ ఐదుగురు సభ్యులు సమన్వయంతో కలసి పని చేయాలని డిప్యూటీ ఎంపీడీవో విమల కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో సోమేశ్వర్, మెంటాడ గ్రామ సెక్రెటరీ కృష్ణ తో పాటు మండలంలో గల సచివాలయ పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వే అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



అక్షర విజేత

ఆదివారం 21 డిసెంబర్ 2025

# ధ్యానంతోనే పిల్లలకు మానసిక ప్రశాంతత

**-నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏం.శివయ్య -డిగ్రీ కళాశాల విద్యార్థులకు ధ్యానంపై శిక్షణా తరగతులు**







పాయకరావుపేట,(అక్షర విజేత) : ధ్యానంతోనే పిల్లలకు మానసిక ప్రశాంతతతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని నక్కపల్లి డిగ్రీ కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ ఏం.శివయ్య అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం (డిసెంబర్ 21) పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం ఆయనవేంపాడు ఆయుష్ యోగా ఇన్ స్ట్రక్టర్ డి. రాంబాబు,ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఎలమంచిలి యోగా గురు ఎ.గంగాధర్ ల శిక్షణలో కళాశాల విద్యార్థులకు ధ్యానంపై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగాప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా ధ్యానం నేర్చుకోవడం వల్ల భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్యాలు దరి చేరకుండా ఉండేందుకు వీలు కలుగుతుంద న్నారు. ఈకార్యక్రమంలో భాగంగా వేంపాడు ఆయుష్ యోగా ఇన్ స్ట్రక్టర్ డి.రాంబాబు,ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఎలమంచిలి యోగా గురు ఎ.గంగాధర్ డిగ్రీ విద్యార్థులకు ప్రాణాయామం,భస్త్రిక, కపాల భాతి,ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. యోగా శిక్షకులు రాంబాబు, గంగాధర్ మాట్లాడుతూ కోపాన్ని నియంత్రించేందుకు ధ్యానం ఉపకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేంపాడు ఆయుష్ డాక్టర్ కె.రఘు,ఫార్మసిస్ట్ రామకృష్ణ,డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# పల్నాడు కలెక్టరేట్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కలెక్టర్ కృతిక శుక్ల ఆధ్వర్యంలో వేడుకలు-పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ**

పల్నాడు జిల్లా అక్షర విజేత

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ, మైనారిటీల ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, వివిధ సంఘాల నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ప్రేమ, సమానత్వానికి ప్రతీక క్రిస్మస్: కలెక్టర్**

ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్ల కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతికి, సోదరభావానికి మార్గదర్శకాలని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇలాంటి వేడుకలు అందరి మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని కలెక్టర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

**ముఖ్య అతిథులుగా కుల సంఘాల నాయకులు**

ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు వివిధ హోదాల్లో ఉన్న సామాజిక వర్గాల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలకు సంఘీభావం ప్రకటించారు.

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవ మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి జిల్లా ప్రజలకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం అధికారులు, మైనారిటీ కార్పొరేషన్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.







# గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు : ప్రత్తిపాటి

**- ప్రజల ఇబ్బందులు గమనించి, పంచాయతీ రాజ్ శాఖ నుంచి నిధులు కేటాయించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు.**

**- కేంద్రప్రభుత్వ సహకారంతో కొండవీడుకు పూర్వవైభవం తీసుకొస్తాం. నిధుల సాధనకు కేంద్రమంత్రి పెమ్మసాని, ఎంపీ కృష్ణదేవరాయలు కృషి చేస్తున్నారు.**

**- రోడ్లు, డ్రైనేజ్ ల శుభ్రత, తాగునీటి సౌకర్యం, వీధిలైట్ల ఏర్పాటులో నిర్లక్ష్యాన్ని సహించను.- స్వయం సహాయక సంఘాల మాటున అవినీతి గత పాలకుల ధన దాహానికి పరాకాష్ట.**

**-పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్నివిభాగాలు సమన్వయంతో విజయవంతం చేయాలి. -ఉచిత కంటి.. గుండె మెగా వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**

**- స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించి మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట అక్షర విజేత

స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా ప్రజలకు స్వచ్ఛత-శుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు, చెత్త రహిత మున్సిపాలిటీలు, గ్రామాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు, ప్రతి నెలా మూడోశనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని పలువార్డుల్లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని, వీధులు, కాలువల శుభ్రతను పరిశీలించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించిన స్వచ్ఛతా దినోత్సవంలో పాల్గొని, స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి, మీడియాతో మాట్లాడారు. గత పాలకులు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది టన్నుల చెత్తను పోగేసి వెళ్లిపోతే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక పట్టుదలతో కేవలం ఏడాదిలోనే చెత్తకుప్పల్ని తొలగించి, డంపింగ్ యార్డులను సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ప్రత్తిపాటి చెప్పారు. తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, వీధిలైట్ల ఏర్పాటుతో పాటు, పారిశుధ్య నిర్వహణపై కూటమిప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షిస్తోందన్నారు. ప్రజలు కూడా తమ బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. పట్టణంలో గతంలో పైపులైన్ల ఏర్పాటులో భాగంగా రోడ్లను అడ్డగోలుగా తవ్వేశారని, సదరు కాంట్రాక్ట్ సంస్థకు మున్ముందు ఎలాంటి పనులు కేటాయించవద్దని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. ఇష్టానుసారం రోడ్లు తవ్వేసి ఏడేళ్లపాటు ప్రజలకు నరకం చూపించారని, చేసిన తప్పులు సరిచేయకుండా, వారికి మరలా పనులిస్తే ప్రజలు ఊరుకోరన్నారు.

**రోడ్ల నిర్మాణానికి పంచాయతీ రాజ్ శాఖ నుంచి రూ.10 కోట్లు**

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరైనట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలు ఎక్కువగా వినియోగించే ప్రధాన రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రపోజల్స్ సిద్ధం చేసినట్టు తెలిపారు.

కొండవీడు కోట అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్న ప్రత్తిపాటి, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కేంద్రప్రభుత్వ పథకాల పరిధిలోని నిధులతో చారిత్రాత్మక ప్రదేశానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. 2026లో కొండవీడు కోటను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రఖ్యాత పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తామని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు.

స్వయం సహాయక సంఘాల మాటున అవినీతి గత పాలకుల ధనదాహానికి నిదర్శనం

పల్నాడు జిల్లాలో తాజాగా బహిర్గతమైన స్వయం సహాయ సంఘాల నిధుల కుంభకోణం గత పాలకుల అవినీతి, ధన దాహానికి నిదర్శనమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. ప్రపంచస్థాయిలో పేరుప్రఖ్యాతులు పొందిన తెలుగు మహిళల స్వయంసహాయ సంఘాల్ని కూడా కలుషితం చేసి, తమ అవినీతికి అవాసంగా మార్చుకోవడం వైసీపీనేతలకే చెల్లిందన్నారు. డ్వాక్రా, మెప్మా సంఘాల్లో అవినీతి వ్యవహారం నరసరావుపేట కేంద్రంగా వెలుగుచూసిందని, దానిలో రోజుకో కొత్త అంశం వెలుగులోకి వస్తోందని, ప్రభుత్వం దీనిపై కచ్చితంగా దృష్టి పెట్టి, బాధ్యుల్ని కఠినంగా శిక్షిస్తుందని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ఆ కుంభకోణం వాసనలు చిలకలూరిపేట కు పాకకుండా చూడాలని అధికారుల్ని ఆదేశించారు. ప్రతి డ్వాక్రా, మెప్మా గ్రూపు సభ్యులు తమ సహచరుల కదలికలపై నిఘా ఉంచాలని, డమ్మీ గ్రూపులపై యంత్రాంగం, బ్యాంకు విభాగాలు ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ఈజీమనీకి అలవాటు పడితే సమస్యల కంటే కష్టాలే ఎక్కువ ఉంటాయని, అందుకు నిదర్శనం గత పాలకులే అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

పల్స్ పోలియో, ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వం సమాజహితం కోసం చేపట్టిన ఉచిత పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరూ తమ ప్రధాన కర్తవ్యంగా భావించాలని ప్రత్తిపాటి తెలిపారు.



శంకర కంటి ఆసుపత్రి, ఆస్టర్ రమేశ్ ఆసుపత్రుల సంయుక్త సహకారంతో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 40వ ఉచిత మెగా కంటి మరియు గుండె వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఆదివారం నాడు పురుషోత్తమ పట్నంలోని శ్రీ షిరిడీసాయి మందిర ప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఎన్టీఆర్ వైద్యసేవ, సీఎం.ఆర్.ఎఫ్ పరిధిలోకి వచ్చే వైద్యసేవలకు కూడా నిపుణులైన వైద్యుల మెరుగైన వైద్యసేవలు అందిస్తారని తెలిపారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డీఈ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చిలకలూరిపేట సానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు హఠాన్మరణం..



చిలకలూరిపేట అక్షర విజేత

చిలకలూరిపేట మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టరు రమణారావు గురువారం ఉదయం విధి నిర్వహణలో ఉండగానే గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందారు. ఈ సంఘటన పట్టణ ప్రజలను మిక్కిలి విషాదంలో ముంచేసింది. మృత్యువుకు గురైన రమణారావు మృతదేహాన్ని పట్టణంలోని వాసవినగర్‌లో ఉంచగా, మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అక్కడకు చేరుకొని ఆయనకు ఘన నివాళులర్పించారు. అనంతరం రమణారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, "నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం పురపాలక సంస్థకు తీరని లోటు. రమణారావు పట్టణ పరిశుభ్రతకు చేసిన కృషి చిరస్మరణీయమవుతుంది," అని కొనియాడారు.

# చిలకలూరిపేటలో వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**





చిలకలూరిపేట అక్షర విజేత

పట్టణంలోని రజక కాలనీలో ఉన్న ప్రార్థనా మందిరంలో 'జీసస్ ప్రేయర్ ఫెలోషిప్' ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా, వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మత పెద్దలు ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి, క్రైస్తవ సోదరసోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు క్రీస్తు జన్మవృత్తాంతాన్ని, శాంతి సందేశాన్ని భక్తులకు వినిపించారు. సమాజంలో సోదరభావం, ప్రేమ వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సంఘ పెద్దలతో పాటు పలువురు ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, మరియు టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు కంచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట మున్సిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ రమణారావు పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .







చిలకలూరిపేట అక్షర విజేత

మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ చేరెడ్డి వెంకట రమణారావు పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేసిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ చిలకలూరిపేట మున్సిపాలిటీ లో 9 సంవత్సరాల నుండి శానిటరి ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ అధికారుల మన్ననలు పొందుతూ, ప్రజల నుండి అభినందనలు అందుకుంటూ అంతకుమించి వర్కర్స్ యొక్క సాధక భాధకాలలో నేనున్నానంటూ వారికి తోడుగా , అండగా ఉంటూ వారి ప్రేమను కూడా పొందారని అన్నారు. వృత్తి నే దైవం గా భావించే ఆయన తుదిశ్వాస వరకు కూడా విధినిర్వహణలో ఉండడంతో వారి జీవితం ధన్యమైందని అన్నారు. వారి సేవలు అజరామరము అని కొనియాడారుఈ కార్యక్రమములో వారివెంట ఇమ్మడి జానకీపతి కొలిశెట్టి సుబ్రమణ్యం , ప్రత్తిపాటి విజయ్ లి తదితరులున్నారు

# ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలు ప్రారంభం

కావలి, ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగంనందు డోర్ డెలివరీ మాసోత్సవాలను ఈనెల 20 నుంచి జనవరి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్టు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్) యం.కల్పన తెలిపారు. ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్ ద్వారా 84 ప్రధాన నగరాల్లో, పట్టణాల్లో 10 కిలోమీటర్ల పరిధిలో ఒక కేజీ నుంచి 50 కేజీల వరకు పార్సిల్‌ను డోర్ డెలివరీ చేయనున్నామన్నారు. ఆర్టీసీ నందు తక్కువధరతో అతివేగంగా,సురక్షితంగా గమ్యస్థానానికి చేరుస్తామని ఆమె తెలిపారు .క్రిస్టమస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగలకు గ్రీటింగ్ కార్డులు, బహుమానాలు,తినుబండారాలు పంపేవారు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ( మెకానికల్ ) బి మల్లికార్జున, సూపెర్వైసర్లు రత్నం, సిహెచ్ మాలకొండయ్య, డి రవిప్రకాష్, సత్యానందం, ఉద్యోగ సంఘనాయకులు, శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు,కేవీ రమణయ్య, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు.



# కావలికి కాపు కాస్తా : -ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి పట్టణం 18వ వార్డులో ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..**

**2029 నాటికి కావలి పట్టణానికి బైపాస్ రోడ్ తీసుకొస్తానని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్పష్టం చేశారు**

**నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి బైపాస్ రోడ్డు సంబంధించి డిపిఆర్ ఇచ్చానని, ఆయన కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ కి అందజేశారని చెప్పారు. అందుకు గడ్కారీ కూడా సానుకూలంగా స్పందించారని వెల్లడించారు**

కావలి.

ఇంటింటికి ఎమ్మెల్యే – సమస్య మీది, పరిష్కారం మాది కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని 18వ వార్డులో.. వార్డు ఇంచార్జ్ శానంహరి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోనే ప్రతి గడపకి వెళ్లి స్థానికులను అడిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బ్యాలెన్స్ సిమెంట్ రోడ్ల నిర్మాణానికి %ఎ% సబ్ ప్లాన్, నుడా ఫండ్స్ కింద 20 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని, నిధులు మంజూరు అయితే వెంటనే పనులు ప్రారంభించిత్వరితగతను పూర్తిచేసిప్రజలకుఅందుబాటులోకితెస్తామన్నారు. అలాగే కావలి ప్రజల దాహార్తి తీర్చేందుకు విజన్ తో ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమృత్1పథకాన్ని నీరుగార్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అమృత్ 2 పథకంకోసం38 కోట్లు కేటాయిస్తోందని, ఆ నిధులతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి పురపాలక శాఖమంత్రి పొంగూరునారాయణ సంప్రదించాలని, 32 కోట్లునిధులు మంజూరు చేశారని, ఇప్పటికే టెండర్లు కూడా పిలిచామని కాదు కృష్ణారెడ్డి తెలిపారు. ఏడాదిన్నర కాలంలోనే కావలిపట్టణాభివృద్ధి కోసం 160 కోట్లునిధులు వెచ్చించామనిఆయన గుర్తు చేశారు. కావలి పట్టణం నుంచి మద్దూరుపాడు వరకు ఫోర్ లైన్స్ రోడ్డు పూర్తయిందని, సెంట్రల్ లైటింగ్ పనులు మిగిలి ఉన్నాయని, అవి కూడా పూర్తయితే త్వరలోనే అందుబాటులోకి తెస్తామని వివరించారు. జనవరి



తర్వాత నుంచి ఇంటింటికీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని పల్లె ప్రాంతాలకు విస్తరిస్తామని వారి స్థితిగతులను కూడా తెలుసుకుని వారి సమస్యనుకూడాపరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వానికి, తనకు వేసిన ఓటు వృథా కానివ్వబోనని చెప్పారు. జవాబుదారీతనానికి నిదర్శనంగా కావలి ఎమ్మెల్యే ఉంటారని.. ప్రజలు చెప్పుకునేలా మెచ్చుకునేలాపని చేస్తానని కావ్య కృష్ణారెడ్డి వెల్లడించారు... ఈ కార్యక్రమంలో కావలి కమిషనర్ జి.శ్రావణ కుమార్, ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులుగుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, సోమశిలమాజీ చైర్మన్, కండ్లగుంట మధుబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర నాయకులుమొగిలి కల్లయ్య, 18వ వార్డు ఇంచార్జ్ శానంహరి, 19వ ఇంచార్జ్ ఏగూరి చంద్రశేఖర్, 26వ టిడిపి ఇంచార్జ్ గంగినేని వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి సీనియర్ నాయకులు తిరువీధి ప్రసాద్, పట్టణ మహిళా అధ్యక్షురాలుఅర్షియా బేగం , జనసేన పట్టణఅధ్యక్షులు బొబ్బ సాయిబిజెపి నాయకులు చిట్టిబాబు, మాల్యాద్రి.. టిడిపి నాయకులు షేక్





హజరత్, మాజీ కౌన్సిలర్ మస్తాన్, దావులూరి దేవ కుమార్ , ఏఎంసీ డైరెక్టర్ మొగిలి విజయ్ కుమార్, వల్లేరి కిరణ్ కుమార్ , షేక్ అలహర్, అక్కలిగుంట సూర్యప్రకాష్ , వార్డు అధ్యక్షుడు పోలిశెట్టి మాలకొండయ్య, ఉపాధ్యక్షుడు షేక్ సుల్తాన్, బూత్ కన్వీనర్లు, సుభాని, సుబ్రహ్మణ్యం, పఠాన్ గౌస్, గొట్టిపాటి రాము, కందేటి వేణుగోపాల్, పబ్బిశెట్టి రంగయ్య, అంబటి శ్రీనివాసులు, జాతికీర్తి శంకర్, శివలింగం వెంకటేశ్వర్లు, శివలింగం వేడుకొండలు, ముద్ర కొలను మాల్యాద్రి, నీలి శెట్టి రమణయ్య, షేక్ జలీలు, షేక్ రాహుల్, షేక్ విక్రమ్, షేక్ బాబు, పొంతగాని వేణుగోపాల్, పొంతగాని హరి, గ్రామ సచివాలయం అధికారులు అన్ని శాఖల అధికారులు, తదితరులు భారీగా పాల్గొన్నారు...

# వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి

**-పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి-ఇవి పాటిస్తే రోగాలు దరిచేరవు**

**-చీపురు పట్టి రోడ్లు ఊడ్చిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు- స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి**

**-హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**







వలేటివారిపాలెం,

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను కచ్చితంగా అలవాటు చేసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వలేటివారిపాలెం మండలం వలేటివారిపాలెం గ్రామంలో అధికారులు, నాయకులతో కలిసి ఆయన స్వయంగా చీపురుపట్టి రోడ్లు ఊడ్చారు. జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు చుట్టూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని, తద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని చెప్పారు. భోజనానికి ముందు, వాష్ రూమ్ కు వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల వద్ద తల్లిదండ్రులకు కూడా పరిశుభ్రత గురించి వివరించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులు వచ్చాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. మంచి బట్టలు, నాణ్యమైన భోజనం, ఇతర సౌకర్యాలన్నీ విద్యార్థులకు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కువసార్లు డీఎస్సీలు నిర్వహించి, పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వల్ల విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ప్రవర్తన ఎలా ఉంది అన్న విషయాలను తల్లిదండ్రులు తెలుసుకోగలుగుతున్నారని చెప్పారు.

వలేటివారిపాలెం హై స్కూల్ అభివృద్ధికి దాతల సహకారం ఎంతగానో ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఒక మాట చెప్పగానే గ్రామస్తులంతా ముందుకు వచ్చి పాఠశాల ఆవరణలో మట్టితోలి చదును చేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. అంతకుముందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.



ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శంకరరావు ఎమ్మార్వో నజీర్ అహ్మద్, అగ్రికల్చర్ ఏడి శేషారెడ్డి, మండల వెటర్నరీ అధికారి చెన్నకేశవులు, గ్రామ సర్పంచ్ సాధు శ్రీలత, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు వలేటి మధు, కొంకా రమేష్, మన్నం మాధవ, గుత్తా అచ్చు త్ వలేటి వెంగళరావు వీర మోస అంజయ్య కాకుమాని మాల్యాద్రి, గుత్తా తిరుపతయ్య, తిరుపతిస్వామి, షేక్ ఖాజావలి, నవులూరి రాజా రమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, చెరువుపల్లి మాల్యాద్రి, ప్రగడ శీను ప్రగడ మోహన్ రావు పంది లక్ష్మీనారాయణ బక్క ముంతల మాల్యాద్రి పిల్లి రామచంద్ర రెడ్డి వార్తల వెంకటేశ్వర్ రెడ్డి గొర్రెపాటి మాధవ కామినేని అశోక్, మోదేపల్లి నారాయణ, మన్నం కృష్ణ, అత్తోట వెంకటేశ్వర్లు, మాధవ, కొండయ్య, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



# టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ





కందుకూరు,

టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు మూడో శనివారం సందర్భంగా కళాశాల విద్యాశాఖ వారి సూచనల మేరకు స్వర్ణాంధ్ర మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగినటువంటి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని, ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్ తరాలను మెరుగైన కాలుష్య రహిత సమాజంలోకి తీసుకెళ్లడం కోసం తమ వంతు పాత్ర నిర్వహించాలని కోరారు. వెదురు మొక్కల పెంపకం ద్వారా వాతావరణంలో ఎక్కువ ఆక్సిజన్ విడుదల చేయవచ్చని తద్వారా కాలుష్యాన్ని నివారించడానికి కృషి చేయవచ్చు అని తెలియజేశారు. తమ కళాశాలలో బ్యాంబూ గార్డెన్ ద్వారా ఆవిధమైన ప్రయత్నం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణం రహిత వస్తువుల్ని వాడటాన్ని తమ జీవన విధానం మార్చుకోవడానికి కృషి చేయాలని తెలియజేశారు. జంతు శాస్త్ర విభాగ ఇన్చార్జ్ డాక్టర్ ఇట్టా అనూష మాట్లాడుతూ మియావాకి విధానం ద్వారా అటవీ పెంపకం యొక్క ప్రత్యేకత వివరించారు. అటువంటి వినూత్న కార్యక్రమం ఎంతో సంతోషమని, విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా ఇందులో భాగస్వాములు కావాలని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం కళాశాలలోని వర్మి కంపోస్ట్ యూనిట్ నందు వానపాములను విడుదల చేసి వర్మి కంపోస్ట్ తయారీ ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాల్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్వి శ్రీహరి, అధ్యాపకులు డాక్టర్ కె. సుజాత, డాక్టర్ కె వి పద్మావతి, సిహెచ్ అలేఖ్య, గడ్డం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల్ని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం......
# - ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





కావలి,

మనందరం బాధ్యతగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణపై దృష్టి సారించిన ప్రభుత్వ ప్రణాళిక బద్ధంగా తీసుకొని ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడంతో శనివారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 18 వవార్డులో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. పచ్చ జెండా ఊపి స్వచ్ఛంద కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారిశుద్ధ కార్మికులు, నాయకులు, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూమనఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన పరిసరాలను కూడాశుభ్రంగా ఉంచుకుంటే మనంఆరోగ్యంగా ఉంటామని మనతోపాటు మన రాష్ట్రంకూడా స్వర్ణాంధ్రత ఉంటుందన్నారు. కాలుష్యాన్ని నివారించుకునేందుకుమొక్కలు నాటడంకూడా మనబాధ్యత అన్నారు. మనం పర్యావరణాన్ని సంరక్షించుకుంటే కాలుష్యాన్ని నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నాగూర్ మీరా స్వాముల గంధ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి..

కావలి,



కావలి రూరల్ మండలం ఆనేమడుగు గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ నాగూర్ మీరా స్వాముల గంధమహెూత్సవ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు శ్రీ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆనేమడుగు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దర్గా కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఘనస్వాగతంపలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, విశ్వాసానికి పాత్రులు ముస్లింలని, తన రాజకీయ జీవితానికి నాంది పలికింది ముస్లిం సోదరులేనని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలవడంలో ముస్లింల కృషి ఎనలేనిదని తెలిపారు. గతఏడాది ఇదే దర్గాలో ఆశీర్వాదం కోరినట్లు గుర్తుచేసుకుంటూ, ముస్లిం సోదరులుతనను మీఇంటి బిడ్డగా భావించి ఆశీర్వదించిఎమ్మెల్యేగా చేశారనిఅన్నారు. తాను ఎల్లప్పుడూ మీగ్రామం, నియోజకవర్గ అభివృద్ధికోసం కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారంలోముందుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముస్లిం సోదరులు నిర్వహిస్తున్న ఈ గంధ మహెూత్సవంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి పాల్గొనడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు.. మన జీవితం నలుగురు మెచ్చే విధంగా ఉండాలని, దేవుని ఆశీస్సులు, ప్రజల ప్రేమతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు కార్యకర్తలు. భక్తులు భారీగా పాల్గొన్నారు..

